తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

29 జనవరి 2026



Follow :



# నాణ్యతలో రాజీలేదు

## హయత్‌నగర్‌లో అభివృద్ధి దూసుకెళ్తోంది

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదేశాలు
- శానిటేషన్ సిబ్బంది విధులు ప్రత్యక్షంగా పరిశీలన
- సీనియర్ సిటిజన్స్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- సాయిబాబా నగర్‌లో రూ.42.50 లక్షల సీసీ రోడ్ల ప్రారంభం
- పరిశుభ్రత, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం
- కాలనీవాసులతో కలిసి అభివృద్ధి పథం : కార్పొరేటర్



**హయత్‌నగర్, జనవరి 28 (జనం సాక్షి):**
హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్‌లో అభివృద్ధి పనులకు శరవేగం పెట్టారు. భాగ్యలత సాయినగర్ కాలనీలో శానిటేషన్ డిఈ నీలిమతో కలిసి శానిటేషన్ సిబ్బంది, సూపర్వైజర్ల విధి నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ హయత్‌నగర్ డివిజన్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించి చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. శానిటేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాలనీవాసులు కూడా శుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు వెంకట్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్లు వెంకట్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

అదే సమయంలో శారదా నగర్ కమ్యూనిటీ హాల్ భవనంలో సీనియర్ సిటిజన్స్ హాల్ నిర్మాణ పనులను ➤లోపలి పేజిలో

### వరల్డ్ యాంటీ-క్రైమ్ అసోసియేషన్ బోర్డులో

# డా. లక్షా పాలా

- వరల్డ్ యాంటీ-క్రైమ్ అసోసియేషన్ అత్యున్నత మండలిలో నియామకం
- కఠిన ప్రమాణాల పరీక్షల్లో అగ్రస్థానం సాధించిన చారిత్రక ఘనత
- నేర నిరోధక రంగంలో అంతర్జాతీయ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఎంపిక
- ఆధునిక దర్యాప్తు, అవినీతి నిరోధం, మహిళల రక్షణలో విశేష నైపుణ్యం
- ప్రపంచ సీనియర్ నాయకుల మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు
- భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన మేడ్చల్ జిల్లా ప్రతిభ






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 28(జనంసాక్షి)** : భారతదేశానికి చెందిన గౌరవనీయురాలు డా. లక్షా పాలా అంతర్జాతీయ స్థాయిలో భారత గౌరవాన్ని మరింత ఉన్నతంగా ఎగరవేశారు. ప్రపంచవ్యాప్తంగా నేర నిరోధక కార్యక్రమాలను అమలు చేస్తున్న వరల్డ్ యాంటీ-క్రైమ్ అసోసియేషన్ కఠిన ప్రమాణాల పరీక్షలు, విధివిధానాలను అత్యుత్తమంగా పూర్తి చేసి అగ్రస్థానం సాధించిన డా. లక్షా పాలాను ఆ సంస్థ అత్యున్నత పాలక మండలి సభ్యురాలిగా (అంతర్జాతీయ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అధికారి) నియమించింది. ఇది భారతదేశానికి చారిత్రక ఘనతగా నిలిచింది. ప్రముఖ వైద్యురాలు, న్యాయ నిపుణురాలిగా బహుముఖ ప్రతిభ కలిగిన మేధావిగా గుర్తింపు పొందిన డా. లక్షా పాలా ఆధునిక నేర దర్యాప్తు, నేర నివారణ రంగాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన నిపుణురాలు. అవినీతి నిరోధం, మానవ అక్రమ రవాణా, మహిళలు-పిల్లల అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, గృహ హింస, మహిళలపై దాడులు, ఆయుధ వినియోగ పరిజ్ఞానం వంటి కీలక ➤లోపలి పేజిలో

## ఉచిత వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన

- సుమారు 85 మంది రోగులకు చికిత్సలు.
- 25మందికి ఆపరేషన్ కోసం హైదరాబాద్.
- దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు.

➤లోపలి పేజిలో

## పరిశుభ్రత పైన విద్యార్థులు శ్రద్ధ పెట్టాలి

- ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటర్నేషనల్ వి లవ్ యు ఫౌండేషన్ కోఆర్డినేటర్ విజయ్ పాల్
- మొయినాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత పరిసరాల శుభ్రత పై అవగాహన సదస్సు



➤లోపలి పేజిలో

## తాండూరులో నామినేషన్ల పర్వం

- మొదటి రోజు 11 దాఖలు
- హడావిడిగా సాగిన నామినేషన్ల ప్రక్రియ
- బీఆర్ఎస్‌కు 5, కాంగ్రెస్‌కు 5, బీజేపీకు 1 స్థానాలు
- వార్డు 1 నుంచి 30 వరకు ఆసక్తికర ఎంట్రీలు
- ఎమ్మార్వో తారా సింగ్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య పర్యవేక్షణ
- పోలీస్ బందోబస్తుతో సుసాగుగా స్వీకరణ




➤లోపలి పేజిలో

# వరల్డ్ యాంటీ-క్రైమ్ అసోసియేషన్ బోర్డులో డా. లక్షా పాలా

రంగాల్లో ఆమెకు విశేష అనుభవం ఉంది. అంతర్జాతీయ సంస్థ సీనియర్ ప్రతినిధుల ఆధ్వర్యంలో సైన్యం, గూఢచారి విభాగాలు, పోలీస్ విభాగాలు, న్యాయ అమలు సంస్థలతో ప్రత్యక్షంగా కలిసి పనిచేసే విధంగా డా. లక్షా పాలా ఉన్నత స్థాయి వృత్తిపరమైన, వ్యూహాత్మక శిక్షణను పూర్తి చేశారు. ఆమె క్రమశిక్షణ, నాయకత్వ సామర్థ్యం, కార్యనిర్వహణ నైపుణ్యాలకు ప్రపంచ స్థాయిలో ప్రశంసలు లభించాయి. ఈ సేవలకు గుర్తింపుగా ఆమెకు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. ఈ నియామకం తో భారత దేశ చట్టాలకు సంబంధించిన ఉల్లంఘనలపై దర్యాప్తు చేయడం, అప్పగించిన బాధ్యతలను చట్టబద్ధంగా నిర్వర్తించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా న్యాయం, నేర నివారణ రంగాల్లో తన సేవలను మరింత విస్తరించనున్నారు. ఇది అంతర్జాతీయ న్యాయ పరిరక్షణ లక్ష్యాలకు బలమైన మద్దతుగా నిలుస్తోంది. డా. లక్షా పాలా ఈ సందర్భంగా వరల్డ్ యాంటీ-క్రైమ్ అసోసియే షన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ముఖ్యంగా డా. అంబాసడర్ అబ్దుల్ అజీజ్ ఖాన్, శ్రీ అతుల్ విశ్వాస్ కడమ్, అంబాసడర్ ప్రొఫెసర్ డా. సయీద్ సలీమ్ అల్ సౌస్, హెచ్.ఈ. డా. లెఫ్టినెంట్ జనరల్ టుండే అతయేషే, డైరెక్టర్ రాడీ జే. మార్టినెజ్ లెబ్రోన్, ు.ు.జు. జనరల్, ఇంపీరియల్ మజెస్టీ కింగ్ జాన్ తదితర గౌరవనీయ ప్రముఖుల మార్గదర్శకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘనత భారతదేశానికి గర్వకారణంగా నిలుస్తూ, అంతర్జాతీయ స్థాయిలో నేర నివారణ, న్యాయ పరిరక్షణ రంగాల్లో భారత పాత్రను మరింత బలోపేతం చేస్తోంది.

# తాండూరులో నామినేషన్ల పర్వం.. మొదటి రోజు 11 దాఖలు

**తాండూరు, జనవరి 28 (జనంసాక్షి):** తాండూరు మున్సిపాలిటీలో మొదటి రోజు నామినేషన్ ప్రక్రియ హడావిడిగా సాగింది. మొత్తం 11 మంది అభ్యర్థులు వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ పత్రాల స్వీకరణ కొనసాగింది. పోలీస్ బందోబస్తు మధ్య అధికారుల సమన్వయంతో ప్రక్రియ సాఫీగా జరిగింది. మున్సిపల్ కౌన్సిల్‌లో అడుగుపెట్టేందుకు ఆశావాహులు బారులు తీరారు. వివిధ పార్టీల నుంచి అభ్యర్థులు తమ అవకాశాలను పరీక్షించుకునేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి:

వార్డు 1: దనసిరి నాగలక్ష్మి (బీఆర్ఎస్), వార్డు 8: తలారి సాయప్ప (కాంగ్రెస్), వార్డు 10: పి. నర్సింలు (బీఆర్ఎస్), వార్డు 14: మ్యాతారి హిందూ సురేష్ (కాంగ్రెస్), వార్డు 15: బొబ్బిలి శోభారాణి (బీఆర్ఎస్), వార్డు 16: నారశ్రీలత (కాంగ్రెస్), వార్డు 20: బిర్కట్ జ్యోతి రఘు (కాంగ్రెస్), వార్డు 23: గడ్డల పరిమళ్ (బీఆర్ఎస్), వార్డు 24: పోలీస్ బాలకృష్ణ రెడ్డి (కాంగ్రెస్), వార్డు 28: నాగారం మల్లేశం (బీజేపీ), వార్డు 30: మహమ్మద్ సాబియా ఫాతిమా (బీఆర్ఎస్) నామినేషన్ ప్రక్రియను స్థానిక ఎంఆర్వో తారా సింగ్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య పరిశీలించారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, నామినేషన్ పత్రాలను సక్రమంగా స్వీకరించారు. తాండూరు మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు ఎన్నికలు జరగనుండగా, మొదటి రోజు నామినేషన్లు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల నుంచి వచ్చాయి. మిగిలిన రోజుల్లో మరిన్ని నామినేషన్లు దాఖలు కానున్నాయి. పార్టీలు తమ బలమైన అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు ఇప్పటికే రంగంలోకి దిగాయి. తాండూరు నియోజకవర్గంలో రాజకీయంగా ఆసక్తికర పోటీ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మరో రెండు రోజులు కొనసాగనుంది.

# స్కూల్ బస్సు బోల్తా ..స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు



**మొయినాబాద్, జనవరి 28, జనంసాక్షి:** స్కూల్ బస్ బోల్తా కొట్టి.. స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు ఈ ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మృగవని పార్కు వద్ద చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బండ్లగూడ జాగీర్ లోని హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ స్కూలుకు చెందిన టీజీ 07వీ 2935 గల బస్సు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ లోగల చాందినీ ఫంక్షన్ హాల్లో స్కూలు వార్షికోత్సవ దినోత్సవానికి సంబంధించిన స్టేజ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని నిర్వహించి. తిరిగి పారాయణ సమయంలో మృగావని పార్కు వద్దకు చేరుకోగా.. బస్సు డ్రైవర్ కు బస్సు పంక్చర్ విన్నపడ్డడంతో ఆకస్మికంగా బ్రేకులు వేయడంతో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొన్ని బోల్తా కొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న 25 మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో పాయటపడ్డారు. సమాచారం అందుకున్న చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, సీఐ పవన్ కుమార్ రెడ్డి, ఎస్సైలు ఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం కారణంగా హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**అచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి : యాలాల ఎస్సై విఠల్ రెడ్డి**

**తాండూరు జనవరి 28 (జనంసాక్షి):** గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించిందని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ సమీపంలోని ప్రతిభ పాఠశాల వెనుక భాగంలో ఉన్న కంది పోలంలో జంతువులు తిన్న మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని మృతదేహం సుమారు పది రోజుల క్రితం మృతి చెందారని గమనించారు. మృతదేహానికి నల్లటి నైట్ ప్యాంటు ధరించినట్లు ఉందని, మృతదేహం వయసు సుమారు 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్యన ఉందన్నారు. ఈ మృతదేహానికి గడ్డం కలదు. ఎవరైనా తప్పిపోయిన వారి ఆచూకీ గనక మీకు తెలిస్తే ఈ మృతదేహాన్ని గుర్తించి ఈ కింది నంబర్లకు ఫోన్ నంబర్.8712670054 (ఎస్సై విఠల్ రెడ్డి) 8712670052 (రూరల్ సిఐ), 8712670017 (డిఎస్పీ)నంబర్ లకు సమాచారం అందిచాలని విజ్ఞప్తి చేశారు.



# బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిన జుంటుపల్లి వెంకట్

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే.**

**తాండూరు జనవరి 28(జనంసాక్షి) :** తాండూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు భారతీయ జనతా పార్టీకి చెందిన జుంటుపల్లి వెంకట్, మరియు పలువురు వార్డ్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ డంకా మోగిస్తుందని వెల్లడించారు. పార్టీలో చేరిన అనంతరం జుంటిపల్లి వెంకట్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తనకు ఆదరణ లభించడం లేదని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ పట్టణ అధ్యక్షులు అబిబ్ లాల , కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలు విజయవంతం చేయాలి

**నేటి నుంచి ఈ నెల 31 వరకు మండల స్థాయి క్రీడలు : ఎంపీడీవో రాధారాణి**



యాచారం, జనవరి 28 (జనం సాక్షి): క్రీడాకారుల క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు వేదిక కానున్నాయి. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నేపథ్యంలో ఎంపీడీవో రాధారాణి పిఈటి, పీడీలతో సమావేశం నిర్వహించారు. వివిధ క్రీడల నిర్వహణతోపాటు పలు అంశాలపై చర్చించారు. నేటి నుంచి యాచారం జడ్పీ హైస్కూల్లో అండర్ 18 విభాగంలో ఈ క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. క్రీడల కోసం ఇప్పటికే దాదాపు 150 మంది ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకపోయినా మండల కార్యాలయానికి చేరుకుంటే జట్లుగా చేసి ఆడించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి ఈనెల 31 వరకు వాలీబాల్ ఫుట్బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, ఖోఖో ఇతర క్రీడల్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఔత్సాహిక క్రీడాకారులకు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ఓ మంచి అవకాశం అన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులంతా క్రీడల్లో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎంఈఓ పాండురంగారెడ్డి, పిఈటి, పిడి లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ హస్తగతం ఖాయం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**



**తాండూరు జనవరి 28(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ హస్తగతం ఖాయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన పట్లోళ్ళ సాయి రెడ్డి, పట్లోళ్ళ వెంకట్ రెడ్డి,పట్లోళ్ళ రాఘవేంద్ రెడ్డి, పట్లోళ్ళ ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు దాదాపు 100 మంది వార్డ్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని సాయిపూర్ లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం ఖాయమని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పలువురు వివిధ పార్టీల నుండి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పరిశుభ్రత పైన విద్యార్థులు శ్రద్ధ పెట్టాలి



**మొయినాబాద్. జనవరి 28(జనంసాక్షి) :** విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత తో పాటు భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కోవడం మర్చిపోవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ సంక్షేమ ఇంటర్నేషనల్ వి లవ్ యు ఫౌండేషన్ కోఆర్డినేటర్ జయపాల్ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ వి లవ్ యు ఫౌండేషన్ చైర్మన్ జాన్ గిల్ జై వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇది ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుంది ఇందులో భాగంగాబుధవారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మొయినాబాద్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల ఇంటర్నేషనల్ వి లవ్ యు ఫౌండేషన్ యుఎస్సి అనుబంధ సంస్థ అయిన భాగముగా తల్లి ప్రేమ అనే పేరు నినాదంతో పనిచేస్తున్న ఆరోగ్యం మరియు పరిశుభ్రత అత్యవసర సాయం పర్యావరణ పరిరక్షణ విద్య మద్దతు సామాజిక సంక్షేమం ప్రస్తుత సంక్షేమ కార్యక్రమాలు లో భాగంగా ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు దోదపడుతుందని పేర్కొన్నారు తమ సామర్థ్య ప్రయత్నాలకు గుర్తింపుగా విలవి యూఎస్ అధ్యక్షుడు వాలంటీర్ సర్వీస్ అవార్డు కంబోడియా రాజు నుండి పొందడం జరిగిందని తెలిపారు భారతదేశమంతట స్థానిక సమాజాలకు కూడా చురుకుగా పనిచేస్తుందన్నారు ఇవి తెలంగాణలోని హైదరాబాద్ వరంగల్ తో పాటు మహారాష్ట్రలోని పూణే తమిళనాడులో కోయంబత్తూర్ వంటి నగరాలలో క్లీన్ వరల్డ్ ఉద్యమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా పరిశుభ్రమైన వాతావరణ అందిస్తుందని తెలిపారు ప్రపంచవ్యాప్తంగా వన్ టు బ్లడ్ డ్రైవ్ ద్వారా ఫీలవ్వ ఆరోగ్యకరమైన రక్తమును దానం చేయడం ద్వారా రక్త సరఫరాలను తిరకరించుటకు దోదపడుతుందని పేర్కొన్నారు ఈ చురుకైన సంక్షేమ ప్రయత్నాల కొరకు సమస్త మహారాష్ట్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మంత్రి కర్ణాటక హోమ్ వివరాలు మంత్రి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్య సభ్యుడు వంటి వారు ఎన్నో పరిశోధన అందించడం జరిగిందని తెలిపారు చరణ అవాలోకనం పరిశుభ్రత విద్య పరిశుభ్రత సామాగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత తో పాటు తినేటప్పుడు మంచి ఆరోగ్యం తీసుకునేందుకు చేతులను శుభ్రంగా కడుకోవాలని ఇందుకోసం సమస్త ద్వారా ఉచితంగా చేతులు కడుక్కునే శానిటైజర్ మిషన్లతోపాటు వసతులను కల్పిస్తున్నట్లు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**88.89 వ సంవత్సర విద్యార్థులు నేడు మేధావులు అయిన వేళ**

**మోమిన్ పేట జనవరి. 28(. జనం సాక్షి) :**

మండల కేంద్రంలో ఏజెర్ ఫంక్షన్ హాల్లో 88,89 జడ్.పి.హెచ్.ఎస్ మోమిన్ పేట,పాఠశాల లో చదివిన88,89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి వేదిక పైకి తీసుకువచ్చి ఆసీనులను చేశారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం నిజంగా పూర్వ విద్యార్థుల గొప్పతనం, చైతన్యం చూస్తుంటే, మా సంతోషానికి అవధులు లేవన్నారు. మోమిన్ పేట పాఠశాల లో 89వ, బ్యాచ్, పూర్వ విద్యార్థుల తో అవినాభావ సంబంధం ఉందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు మమ్మల్ని మర్చిపోకుండా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి



ఘనంగా సన్మానించి గురు భక్తిని చాటుకున్న పూర్వ విద్యార్థులకు మా జీవిత పర్యంతం మా ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సతీష్ చంద్ర, ఉపాధ్యాయులు, ఎస్ నారాయణ రెడ్డి, వీరేశం, జగన్నాథరావు, వీరన్న, రామాంజనేయులు, సత్యనారాయణ, వెంకట్రామరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సమద్, మోమిన్ పేట స్థానిక సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సామాజిక కార్యక్రమాలు అభినందనీయం

- **కొలను హనుమంత రెడ్డి**
- **లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**కుత్బుల్లాపూర్ జనవరి 28 (జనం సాక్షి):**

సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ముందు ఉండడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో చింతల్ లోని విజ్ఞాన్ సుధా హైస్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి హనుమంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఉపయోగపడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైసింగ్ తెలంగాణ పేరుతో భారతదేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీసుకెళ్తుంది అన్నారు. విద్యార్థులకు ఉత్తమైన భవిష్యత్తు ఇచ్చే విధంగా విద్యా విధానం రూపొందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ, కంటి, దంత, గుండె, స్త్రీ సంబంధిత వైద్యులు వైద్య పరీక్షలు చేసి




అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిరు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దయాకర్, విజ్ఞాన సుధా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ సుధా, లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వినోద్ జాదవ్, గడ్డమీది బాలరాజు, సి హెచ్ నరసింహులు గౌడ్, భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్, లక్ష్మారెడ్డి, రషీద్ పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు.

**డీఎస్పీ నర్సింగ్ యాదయ్య**



తాండూరు జనవరి 28(జనంసాక్షి) : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నర్సింగ్ యాదయ్య పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ లకు తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉండాలని ఎలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలలో పాల్గొనరాదని హెచ్చరించారు.ఎవరైనా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకపరిచే విధంగా ప్రవర్తించిన, దుర్భాషలాడిన వారి పైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకుంటామని చెపించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ గూడూరి సంతోష్ కుమార్, ఎస్ఐలు పుష్పలత, సాజిద్ పాల్గొన్నారు.

# నాణ్యతలో రాజీలేదు



సీనియర్ సిటిజన్స్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసరా కమిటీ హయత్‌నగర్ సర్కిల్ ఉపాధ్యక్షుడు యాది రెడ్డి, శారదా నగర్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, సభ్యులు హరి ప్రసాద్, సుబ్బా రావు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇక సాయి బాబా నగర్‌లో రూ.42.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హయత్‌నగర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కాలనీలో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి సౌకర్యాలను దశలవారీగా కల్పిస్తున్నామని వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాతుల రవి, కార్యదర్శి ఏ. మహేందర్, కోశాధికారి జి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పి. మల్లేష్, సంయుక్త కార్యదర్శి కె. రవీందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన

- **సుమారు 85 మంది రోగులకు చికిత్సలు**
- **25మంది కి ఆపరేషన్ కోసం హైదరాబాద్**
- **దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు**





**తాండూరు జనవరి 28(జనంసాక్షి) :** ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలనుంచి విశేష స్పందనలభించిందని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు పేర్కొన్నారు. యాలాల మండలం దేవనూర్ గ్రామంలో బుధవారం మమత హాస్పిటల్ బాచుపల్లి హైదరాబాద్ నుండి డాక్టర్స్ అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఉచితంగా చికిత్సలు నిర్వహించారు. ఇందులో బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించిన ఉచిత శిబిరంలో సుమారు 85 మందిదాకా రోగులకు చికిత్సలు నిర్వహించారు.ఇతర చికిత్సల నిమిత్తం 25మంది కి ఆపరేషన్ కోసం హైదరాబాద్ తీసుకెళతామన్నారు.ఈ సందర్భంగా దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు మాట్లాడుతూ ఆరోగ్య మే మహాభాగ్యం అన్నారు. ఉచిత వైద్యశిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరు న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కిరణ్ కుమార్,బొడ్డా మల్లేశం, మాజీ ఎంపీటీసీ గోపాల్, మెట్లి కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తాండూరు మున్సిపల్‌పై బిఆర్ఎస్ జెండ ఎగరవేస్తాం

**బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ళ నర్సింలు**

**తాండూరు జనవరి 28(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామనిబిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ళ నర్సింలు పేర్కొన్నారు.తాండూరు మున్సిపల్ పరిధి సాయిపూర్ 10వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పట్లోళ్ళ నర్సింహులు బుధవారం తన తొలి సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి తన మద్దతుదారులతో కలిసి వెళ్లిన ఆయన, అధికారికంగా నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పట్లోళ్ళ నర్సింహులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరియు స్థానిక నేతల సహకారంతో తాండూరులో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. 10వ వార్డులోని ప్రతి గల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయిపూర్ ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అమృతాలయ వార్షిక బ్రహ్మోత్సవాల పూజలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్ జనవరి 28 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ లో గల'అమృతాలయ శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం' ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, రాధాకృష్ణ, జలీల్ ఖాన్, పరశురాం మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయము వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జనవరి 28 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్ నగర్ లో గల పెద్దమ్మ తల్లి, పోచమ్మ తల్లి దేవాలయం 21 వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుని పూజించడం వలన మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ రంగారావు, ఏవి శేషాచారి, గోపాల్ రెడ్డి, బొబ్బ ప్రసాద్, ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నే రాజు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, పూర్ణ చంద్రగుప్త, శ్రీనివాస చారి, టిటికె శ్రీనివాస్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు పేదలకు స్వయం ఉపాధి కల్పించడం అభినందనీయం

- చేతన ఫౌండేషన్,ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ ద్వారా 40 కుట్టు మిషన్లు,1 ట్రై సైకిల్,12 తోపుడు బండ్లు,పేదలకు పంపిణీ
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి జనవరి 28(జనంసాక్షి): గ్రామీణ పేదలు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకొని చిరు వ్యాపార రంగంలో రాణించడానికి చేతన ఫౌండేషన్,ఉన్నతి శిక్ష ఫౌండేషన్ సంయుక్తంగా నిరుపేద మహిళలను గుర్తించి కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు,ట్రై సైకిల్లను అందించడం అభినందనీయ మన్నారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్ లో చేతన ఉన్నతి శిక్ష ఫౌండేషన్ల సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా పేదవారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో 40 కుట్టుమిషన్లు 12 తోపుడు బండ్లు,వికలాంగుల కోసం ట్రైసైకిళ్లను చేతన పౌండేషన్ చైర్మన్ రవి కుమార్,యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి లతో కలిసి లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో చేతన ఫౌండేషన్ సుమారు 50 కోట్ల వ్యయంతో పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు.2016 సంవత్సరంలో ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ స్థాపించి పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు.ప్రభుత్వాలు ఎంత సేవ చేసినా కొంతమేర మిగిలి ఉంటాయి.అలాంటి వాటిని గుర్తించి స్వచ్ఛంద సంస్థలు సేవ భావనతో ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో,మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు సహకరిస్తున్నాయని పేర్కొన్నారు.పేదవారికి సేవ చేయడమే నిజమైన మానవసేవ అని ఎమ్మెల్యే కొనియాడారు. అంతకముందు చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ..రెండు తెలుగు రాష్ట్రాల్లో పేద విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ టాప్,లు అనాధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు,నిరుపేదలకు కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు.

## స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వారిని అడ్డుకోవడం సరికాదు..

**ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే..**

స్వచ్ఛంద సంస్థలు పేద ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చి ఈ ప్రాంతంలో ఒక చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే చూసి ఓర్వలేక స్థానిక సర్పంచ్ కటికల శేఖర్,ఉప సర్పంచ్ ఈశ్వర్,వార్డు మెంబర్లు,బారసా నాయకులు వచ్చి కార్యక్రమాన్ని అడ్డుకోవడం భావ్యం కాదన్నారు.ఈ ప్రాంత పేద ప్రజలపై ప్రేమ ఉంటే స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను గుర్తించి అందరిలాగే మీరు కూడా స్టేజి పైకి వచ్చి మాట్లాడాలని సూచించారు.ఇది ప్రభుత్వ పోగ్రామ్ కాదని,స్వచ్ఛంద సంస్థలు కలిసి చేస్తున్న కార్యక్రమానికి ఒక ఎమ్మెల్యేగా నన్ను ఆహ్వానిస్తే వచ్చానే తప్ప వేరే ఉద్దేశంతో రాలేదన్నారు.ఒక మంచి కార్యక్రమం చేసే వారికి ప్రోత్సహిస్తే మరింత మందికి సేవ చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తాయన్నారు.అమ్మ పెట్టదు" అడుక్కొనివ్వదు"అన్న చందంగా ఈ ప్రాంత రాజకీయ నాయకులు ప్రవర్తన ఉందని విమర్శించారు.ఈ ప్రాంతంలో మంచి చేసే కార్యక్రమాలను అడ్డుకునే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేతన పౌండేషన్ కోశాధికారి సురేష్,సీతారామయ్య,ఆర్లగడ్డ వెంకటరమణ,యుఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి,సెక్రటరీ రఘుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి,పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి,పిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా, అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి,భగవాన్ రెడ్డి,ఆవంచ నరసింహారెడ్డి, ప్రదీప్ రెడ్డి,రంగారెడ్డి,కాకి కృష్ణ,డేవిడ్ పర్వతాలు, అజీజ్, రాజేందర్ నాయక్, గోపాల్, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ చాంప్లా నాయక్,హౌసింగ్ ఏఈ చక్రి,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు










## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**కేశంపేట, జనవరి 28 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొనాయపల్లి గ్రామానికి చెందిన షాగంటి సులోచనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్పంచ్ సోప్పరి ధనలక్ష్మి రామకృష్ణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు చిత్రమోని రాజు, పోరండ్ల మహేందర్, గ్యార సురేష్, ఐలాపురం మాధవ రెడ్డి, నాయకులు కర్రెడ్ల నరసింహారెడ్డి, సోప్పరి జంగయ్య, బయ్యా కృష్ణయ్య, చిత్ర మోని లక్ష్మయ్య, బయ్య రాములు, ఐలాపురం సంతోష్ రెడ్డి, సోమరాజ్ మహేష్, శశి నేత, చిత్రమోని చెన్నయ్య, బర్కం మహిపాల్, బర్కం నర్సింహా, శాగంటి కుర్మయ్య, బర్కం మహేష్, పినమోని రమేష్ పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీలో మొదటి రోజు 10 నామినేషన్లు



**చేవెళ్ల, జనవరి 28 (జనంసాక్షి)** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో 18 వార్డులు ఉండగా, మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 8, సీపీఐ పార్టీ అభ్యర్థి ఒకరు, బిజెపి పార్టీ ఒకరు, మొదటి రోజు మొత్తం 10 నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

## కొడంగల్ మున్సిపల్ 2వ వార్డు బిఅర్ఎస్ అభ్యర్థి ఖరారు

### 25 కోట్ల అభివృద్ధితో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దిన నాయకత్వానికి అవకాశం ఇవ్వండి



**కొడంగల్, జనవరి 28 (జనంసాక్షి) :** కొడంగల్ మున్సిపల్ 2వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కొడంగల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ గట్టు రాంచంధర్ రావు సమక్షంలో 2వ వార్డు పార్టీ అభ్యర్థిగా మాజీ వార్డు కౌన్సిలర్ భార్య మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీ వాణిశ్రీ మధుసూదన్ రావు ను పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా నిర్ణయించింది. గత ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ పట్నం నరేందర్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో, కౌన్సిలర్ శ్రీ మధుసూదన్ రావు గారి ఆధ్వర్యంలో 2వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సుమారు 25 కోట్ల రూపాయల నిధులతో వార్డును ఆదర్శనీయంగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాలలో వార్డు గ్రంథాలయం, వాటర్ ట్యాంక్, కూరగాయల మార్కెట్,కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కమ్ సీసీ రోడ్లు,బీసీ కమ్యూనిటీ హాల్,స్మశాన వాటిక, శివాలయం సమీపంలో షెడ్డు నిర్మాణం,హైదరాబాద్ రోడ్‌కు డైరెక్ట్ కనెక్షన్ సీసీ రోడ్,హైమాస్ట్ లైట్స్ మరియు స్టేడియం, కేజీబీవీ ఇంటర్ కాలేజ్,వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 50 లక్షల రూపాయల నిధులు వంటి ఎన్నో ప్రజాప్రయోజన పనులు పూర్తి చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ మధుసూదన్ రావు, మాజీ పిఎ సిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, భీములు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్, మహిపాల్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, కోట్ల మహిపాల్ తదితర పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2వ వార్డు అభివృద్ధికి నిబద్ధతతో పనిచేసిన నాయకత్వాన్ని గుర్తించి, మరోసారి వాణిశ్రీ మధుసూదన్ రావుని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు పరిశీలకుల నియామకం

### ఆలియాబాద్‌లో పోలింగ్ బూతుల పరిశీలన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సాధారణ ఎన్నికల పరిశీలకులుగా కొర్ర లక్ష్మి (ఐఏఎస్), వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్?లను నియమించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ బూతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు, ర్యాంపులు, రేలింగ్‌ల ఏర్పాటు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాల భవనాలను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ జండా ఎగరాలి

### బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మందాడి రంగారెడ్డి



**మొయినాబాద్, జనవరి28, జనంసాక్షి:** మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని, మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ముతా జయసింహ అమృత్ చౌహన్ పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామంలోని పద్మావతి గార్డెన్ లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమావేశంలో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృత సమావేశంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొయినాబాద్ మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు మనందరం కృషి చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మందాడి రంగారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కలిగిన వాళ్లే, బాధ్యతను వదిలేస్తే..

# సమాజం అంధకారంలోకి..

ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు వీరందరూ కుటుంబాలను నిలబెట్టడంతో పాటు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాల్సిన బాధ్యత కలిగిన స్థానాల్లో ఉన్న వ్యక్తులే. అయితే అలాంటి బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉండి కొంతమంది ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య ధోరణి సామాన్య ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఒక స్థాయిలో ఉండి, మంచిని నేర్పించాల్సినవాళ్లే తప్పటడుగులు వేస్తే, అది కేవలం వ్యక్తిగత తప్పుగా మాత్రమే మిగలదు. ఆ వ్యక్తిగత తప్పుడు ప్రవర్తన మొత్తం వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఏ వ్యవస్థలో అయినా ఒక్కరి తప్పు లక్షల మందిపై ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. అందుకే బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారి ప్రవర్తన అత్యంత కీలకమవుతుంది. జవాబుదారిగా ఉండాల్సినవాళ్లే చెడు మార్గాల్లో పయనిస్తే ప్రజల్లో నమ్మకం కూలిపోతుంది. నమ్మకం కోల్పోయిన చోట చట్టాలు, నియమాలు కూడా ప్రభావాన్ని క్రమంగా కోల్పోతాయి. అధికారంతో పాటు బాధ్యత లేకపోతే వ్యవస్థ నిలబడడం అసాధ్యమవుతుంది. బాధ్యతగా ఉండాల్సినవాళ్లే బాధ్యతను వదిలేస్తే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్న భేతాళ ప్రశ్నగా మిగిలిపోతుంది. అప్పుడు తప్పు చేయడం తప్పుగా కనిపించదు, నిర్లక్ష్యం సాధారణంగా మారుతుంది. నేడు అనేక చోట్ల నిర్లక్ష్యం సాధారణ విషయంగా మారిపోతోంది. పని చేయకపోయినా ప్రశ్నించేవారు లేకపోతే, తప్పు చేసినా శిక్ష ఉండకపోతే , ఆ వ్యవస్థలో బాధ్యత భావం నశిస్తుంది. ఇది కేవలం ఒక శాఖకు, ఒక సంస్థకే పరిమితం కాకుండా నెమ్మదిగా మొత్తం వ్యవస్థను కబళిస్తుంది.



వ్యవస్థలో ఉంటూ వ్యవలలోనే తప్పుదుగులు వేసిన వారికి సరైన శిక్షలు లేకపోవడం కూడా ప్రజలలో నమ్మకాన్ని కోల్పోయే పరిసితి ఎదురవుతుంది, అదే సమాజాన్ని నెమ్మదిగా ప్రమాదకరమైన దిశలో నడిపిస్తుంది. సమాజం సుస్థిరంగా నిలబడాలంటే ముందుగా బాధ్యత భావం బలపడాలి. అధికారంలో ఉన్నవారు విధి పట్ల నిబద్ధతను చూపాలి. నియమాల అమలుతో పాటు జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలుస్తుంది. బాధ్యత అనేది భారం కాదు, అది ఒక అరుదైన విలువ. ఆ విలువను కాపాడుకున్నప్పుడే వ్యవస్థ బలపడుతుంది, సమాజం సరైన దిశలో ముందుకు సాగుతుంది. లేకపోతే బాధ్యత లేని అధికార ధోరణి సమాజానికి అత్యంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఎవరు ఏ స్థాయి ఉద్యోగం చేస్తున్నారన్నది ముఖ్యం కాదు. ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిలో స్వీయ నియంత్రణను ఏర్పరుచుకొని, బాధ్యత కలిగిన పనిని అదే బాధ్యతతో నెరవేర్చాలి అనే సంకల్పంతో పనిచేస్తే వ్యవస్థలో మంచి మార్పు మొదలవుతుంది. బాధ్యత అనేది పైస్థాయి ఆదేశాల వల్ల కాదు, వ్యక్తిగత నిబద్ధత వల్లే బలపడుతుంది. ఈ నిబద్ధత పెరిగినప్పుడు సమాజానికి మంచి చేసే అలవాటు సహజంగా రూపుదిద్దుకుంటుంది. వ్యక్తి బాధ్యతాయుతంగా మారితే వ్యవస్థలో మార్పు కనిపిస్తుంది; వ్యవస్థ మారితే సమాజం సరైన దిశలో ముందుకు సాగుతుంది. సమాజం బాగుంటే దేశం కూడా సుస్థిరంగా నిలుస్తుంది. మార్పు కోసం ఎదురు చూడాల్సింది ఇతరుల నుంచి కాదు, ఎవ్వరికి వాళ్ళ మనస్సు నుంచి మార్పు ప్రారంభమవ్వాలి.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9493613555, 9393613555**